77118

# చక్రభ్రమణం

గంటి రమాదేవి

పెళ్ళయిన మూడునెలలకి పుట్టింటికొచ్చింది శారద. ఇరవైయేళ్ళు పుట్టిపెరిగిన వూరూ ఇల్లూ కొత్తగా వున్నాయి. మనుషులు కొత్తగా ప్రవర్తిస్తున్నారు. తమ్ముడు, చెల్లాయి తనని కొత్తగా చూస్తున్నారు. పూర్వంలా చనువుగా లేదు అమ్మ. నాన్న సరేసరి ఇంటికొచ్చిన చుట్టానికి జరిగే మర్యాదలన్నీ జరుగుతున్నాయి. ఇబ్బందిగా వుంది శారదకు.

"కిందటి నెల తీసుకున్న అడ్వాన్స్ ఈ నెలనుంచి పట్టుకుంటున్నారు. వచ్చే జీతంలో డెబ్భైయిదు రూపాయలు తక్కువ" శారద తండ్రి నిట్టూరుస్తూ అంటే, "అయ్యో! ఎలాగా! అమ్మాయి కూడా వచ్చింది వెళ్ళేప్పుడు చీరె జాకెట్టు పెట్టాలా? ఎంతలేదన్నా ఓ అరవై కావాలి" అంది తల్లి నీరసంగా. శారద రావడంతో సంభాషణ ఆపేశారు. మనస్సు చివుక్కుమంది. పెళ్ళవడంతో ఆడపిల్ల పరాయిదయిపోతుంది. పూర్వపు చనువు, ఆత్మీయత పోతుంది పుట్టింట్లో. అక్కడ ఇంకా కొత్తమనిషే. ఇటూ, అటూ ఎవరూలేని వంటరి పరిస్థితి. పుట్టింటికి వస్తూవుంటే భర్తవేసిన ఆర్డర్ గుర్తుకొచ్చింది.

"పెళ్ళిలోనే ఇస్తానన్న మోటార్‌సైకిలు ఇంకాఇవ్వలేదు. ఆ బాపతు డబ్బు నువ్వు వచ్చేటప్పుడు తీసుకురావాలి. తీసుకు రాకపోతే ఏమవుతుందో తెలుసా?"

భయంగా తలూపింది శారద. ఏమవుతుందో తెలియదు ఆమెకు. ఏమైనా 'అది' మాత్రం భయం కలిగించేది అయివుంటుంది. ఈ విషయం తల్లికి తండ్రికి ఎలా చెప్పాలి? తెచ్చిపెట్టుకున్న మర్యాద, పరాయి వూరునుంచి వచ్చిన బంధువులకు చూపే ఆ మహానా గౌరవం మానసికంగా దూరమయేట్టు చేశాయి శారదకు. నాలుగురోజులు బాగానే గడిచాయి. మర్యాదలు తగ్గాయి. ఇంటిపని, వంటపనిలో సాయం చేస్తానంటే ఇదివరకటిలా 'వద్దని' బలవంతం చేయడంలేదు. ముళ్ళమీద వున్నట్టుగా వుంది ఆమెకు.

వారం అయిన తర్వాత తల్లితో అంది శారద.

'వారం అయిపోయింది. నేను రేపు బయలుదేరుతాను''.

సంతోషాన్ని బయటపడనివ్వకుండా తల్లి అంది. "అప్పుడే ఏం తొందర? ఇంకో నాలుగు రోజులుండి వెళుదువుగాని" అప్పుడే వచ్చిన తండ్రి అన్నాడు. "అవునమ్మా! మళ్ళీ ఎప్పుడు వస్తావో ఏమో! ఇంకో వారం ఉండి వెళుదువుగాని"

"లేదు నాన్నా! ఇంకా ఎక్కువ రోజులుంటే ఆయన కోప్పడతారు" అని సంశయిస్తూ అంది. "పెళ్ళిలో ఇస్తానన్న మోటారు సైకిలు గురించి గుర్తు చెయ్యమన్నారు".

ఆ మాట వాళ్ళిద్దరి మీద ఎంత ప్రభావాన్ని చూపించిందో రెండు నిమిషాల మౌనమే నిరూపించింది.

నిట్టూర్చి అన్నాడు తండ్రి. "అదే ప్రయత్నంలోనే వున్నాను. కాని వెయ్యి వెనుకబాటుకాలేదు. డబ్బు చేతికందిన మరుక్షణం, నేనే తెచ్చిస్తాను".

ప్రయాణం రోజు వచ్చింది. పిండివంటలతో భోజనంపెట్టారు శారదకు. మనసు పరిపరి విధాలుపోతోంది. వట్టి చేతులతో తిరిగొచ్చిన తనకు ఎటువంటి స్వాగతం లభిస్తుంది? భర్త ఏమంటాడు? అత్తగారు? అన్నం సహించలేదు. తియ్యటి క్షీరాన్నం, పాయా, గసగసాలు వేసిన భక్ష్యాలు తినాలనిపించలేదు. రిక్షా ఎక్కి స్టేషన్‌కొచ్చారు శారదా తల్లీ. మధ్యాహ్నం ఎండమండిపోతూ వుంది. స్టేషన్ బావురుమంటోంది. రెండు, మూడు మేకలు ప్లాట్‌ఫాం మీద తిరుగుతూ వున్నాయి. ఎండ భరించలేక చెట్లమీదకు చేరాయి పక్షులు.

తల్లి ఏదో మాట్లాడుతూ వుంది. పరధ్యానంగావున్న శారదకు అవేవీ వినపడడంలేదు. తక్కువ కట్నంతో ఎక్కువ హోదావున్న అల్లుడ్ని తెచ్చుకుని పెట్టిన పెట్టుబడికి ఎక్కువ లాభం పొందాలని ఆడపిల్ల తండ్రే, తనకున్న అర్హతలకు మార్కెట్లో ఎక్కువ ధర సంపాదించాలనీ పెళ్ళికొడుకూ అనుకుంటారు. ఈ క్రయవిక్రయాల విషయంలో పెళ్ళి కూతుర్ని ఎవరూ పట్టించుకోరు.

స్వేచ్ఛగా తిరిగే జంతువులు, గాలిలో ఎగిరే పక్షులు ఎంతో అదృష్టవంతులు. ఈ వ్యాపార ధృక్పథం వాటి తాలూకు ఉక్కుతీగల పంజరం, కనపడని జైళ్ళు, ఆ బాధలూ, బరువులు వాటికిలేవు.

రైలుశబ్దం దూరంగా వినపడింది. శారదగుండె బరువెక్కింది. నిస్సహాయమైన పరిస్థితి పుట్టించిది. కారణాలు విని, వినదల్చుకోని కాఠిన్యం నిండిన కరకు గుండెలు అత్తింటి వారిది.

దడదడమంటూ రైలు వస్తోంది. మౌనంగా, రైలునూ, దాన్లో జనాన్ని మోస్తున్న రైలుపట్టాని ఎవరూ గుర్తించుకోరు. మౌనంగా, బరువును మోయవలసిన ఆడదీ అంతే.

అన్యమనస్కంగా రైలెక్కింది శారద. జారుతున్న కన్నీటిపొర అవతల వేయిపూపుతున్న తల్లి మసగ్గా కనపడింది. కనిపించిన తల్లి పుట్టి పెరిగిన వూరూ కనుమరుగయ్యాయి. అదే ఆఖరి చూపని అప్పుడు శారదకు తెలియదు.

రైలువేగం అందుకుంది. దానితోపాటు శారద ఆలోచనలు కూడా వేగంగా కదుల్తున్నాయి. రైలుదిగి ఇంటికి వెడుతుంది. డబ్బు తీసుకురాలేదని తెలిసిన క్షణం, తను విషకంటకం అవుతుంది. మాటలతో మనసుని చేతులతో శరీరాన్ని బాధిస్తారు. నిస్సహాయంగా ఆ దుర్భర పరిస్థితిని ఓరిమితో సహించడం తప్ప ఇంకోమార్గంలేదు. ఎన్నాళ్ళు? కరిగిపోని ఆ చీకటి వెలుగురేఖ లేని తిమిర కుహరంలాటి ఈ జీవితం ఎన్ని రోజులు?

రైలు డబ్బాలో కిటకిటలాడుతున్న జనం మధ్య ఓ బిచ్చగాడు కోతిని ఆడిస్తున్నాడు. కోతికి ఆడపిల్ల లాగా అలంకారం చేశాడు. నొసటన ఎర్రటి తిలకం బొట్టు లంగా, జాకెట్టు మెడలో తాడు రెండో చివర తాడు కోతినాడించే వాడి చేతిలో వుంది. వాడి ఇంకో చేతిలో కర్ర! కోతి చేతికి ఒక సత్తుగిన్నె ఇచ్చాడు. "ఇది అత్తగారి కుండ. నీళ్ళు తీసుకురా" కోతి మాట్లాడలేదు. కోతినాడించేవాడు బెత్తంఎత్తాడు. కోతి గిన్నె అందుకుని విసురుగా నేలకేసి కొట్టింది. మరిపుట్టింటి కుండ. కోతి సత్తుపాత్రను తలమీద పెట్టుకుంది. జనం అంతా నవ్వారు. కోతి చేష్టలు చూసి అంత బాధలోను శారద నవ్వుకుంది.

రైలుదిగి రిక్షా ఎక్కి ఇంటికి బయలుదేరింది. ఇల్లు సమీపిస్తున్న కొద్దీ కొండలా భయం పెరుగుతూ వుంది. లభించబోయే తిరస్కారాలు, దూషణలు తలుచుకున్న కొద్దీ మనసు బరువెక్కుతోంది.

కోతి ఆట గుర్తుకొచ్చింది. కోతి చెప్పినట్టు విని కోతులాడించే వాడిని ఆడించింది పరిస్థితుల కనుగుణంగా సర్దుకుపోయే గుణం జంతువులకు వుంది.

రిక్షా దిగి బెరుకు బెరుకుగా ఇంట్లో అడుగుపెట్టింది.

> రైలు డబ్బాలో కిటకిటలాడుతున్న జనం మధ్య ఓ బిచ్చగాడు కోతిని ఆడిస్తున్నాడు. కోతికి ఆడపిల్లలాగా అలంకారం చేశాడు. నొసటన ఎర్రటి తిలకం బొట్టు లంగా జాకెట్టు. మెడలో తాడు. ఇంకోచేతిలో కర్ర!

22168





భర్త ఆఫీసునుంచి వచ్చినట్టున్నాడు. సైకిలు బయటే వుంది. శారద రావడం అత్తగారు చూసి గలగల నవ్వుతూ ఒరే! అబ్బాయి! నీ పెళ్ళాం వచ్చింది'' అని లోపలకు చూసి అరిచింది.

"నువ్వు ఈ రోజు వస్తావని రాసిన ఉత్తరం అందిందమ్మా! ఆఫీసుకు వెళ్ళకుండా ఇంట్లోనే కూర్చున్నాడు. ఇప్పుడు వెళ్ళి ఆ మోటారు సైకిలు కొనుక్కోవాలని".

అత్తగారి మాట పూర్తికాకముందే భర్త బయటకు వచ్చాడు.

"వచ్చావా? హమ్మయ్య! ఏదీ డబ్బు!".

శారద మౌనంగా ఉండడంతో విషయం అర్థమైంది వాళ్ళకి.

ఇంకా ఏం చూస్తావ్! వెళ్ళు నాయనా లోపలికి! దరిద్రపు మొహాలకు ఆ భాగ్యం కూడానా! ఆ ముఖానికి అర్ధశేరుపసుపా అని...'' అత్తగారి విష్ఠూరాలు మొదలయ్యాయి.

విసురుగా ఇంట్లోకి వెళ్ళిపోయాడు భర్త. ప్రొద్దుటనుంచి ప్రయాణం చేసిన శరీరానికి అలసట తీరుతుంది తెల్లవారితె. గుమ్మంలోకి వచ్చిన కొత్త కోడలు ఇటువంటి స్వాగతం మర్చిపోలేదు ఎన్నిరోజులు తెల్లవారినా!

"అంత చేతకాని సన్నాసి కూతురు పెళ్ళెందుకు చెయ్యాలి! ఆశలెక్కువ, స్తోమత తక్కువ. వెధవ సంబంధం. ఇదే ఇంకో మామయితేనా ఇలా వుండునా? ఛీ... ఛీ వెధవ మనుషులు'' ఇలా తిట్ల వర్షం కురుస్తూనే ఉంది.

తాతలు తండ్రులు, వంశాలు, గౌరవాలు అన్నీ క్రషర్‌లోవేసి నలగొట్టినట్లు నలిగిపోతున్నాయి.

శారద కోపం, ఉక్రోషం ఒక్కసారి పెల్లుబికింది. అత్తగారు సరే! భర్త, డబ్బులేకపోతే ఇక తనకు విలువేలేదా! ఇంత నిరాదరణకు గురి కావడానికి తన పాత్ర ఎంత! డబ్బిస్తే తెచ్చుండేది. ఇవ్వకపోతే తనేం చెయ్యాలి?

తిరిగి ఇంటికి వెళ్ళిపోతే!

అక్కడా అంతే...

నా తిరిగి వెళ్లడానికి రైలు చార్జీకూడా లేదే.
శ్రంలో వుండిపోయిన శారదను ఎవరూ
దు. గ్రుడ్లనీరు కుక్కుకుంటూ అక్కడే
యింది. అప్పుడు తట్టింది... మార్గాంతరం.
వెయ్యాలి!
తుడుచుకుని లోపలకు వెళ్లింది. సూట్‌కేసు
ట్టి బాత్‌రూంకెళ్ళి సబ్బుతో ముఖం కడుక్కుని
ంలోకి వచ్చింది. భర్త రుసరుసలాడుతూనే
ం.

ధవ ఇల్లు. వెధవ సంత'' గట్టిగా అంది శారద.
రబడ్డాయి శారద భర్తకు.
వరింటిసంగతి?''.

అదే. మా పుట్టింటి సంగతే.. ఒకతీరా! ఒక
ప్రొద్దున టీ పొడుం దగ్గర్నుంచి అన్నిటికీ
లాటే... టీ కాఫీలు అబ్బబ్బ. కుడితినీళ్ళ
లో ఇంత తారుపోసి ఇచ్చినట్టే. ఇన్నాళ్లా ఆ ఇంట్లో
వున్నానా అని ఆశ్చర్యమేస్తోంది. ఎప్పుడు వచ్చి ఇక్కడ
దామా అని ఒకటే ఆరాటం''.

రద భర్త ముఖంలో కోపపు
మాయమయ్యాయి. దానిస్థానే కుతూహలం చోటు
ంది. గుమ్మంలో నిలబడి వింత చూస్తున్న అత్తగారు
పెద్దవిచేసి వింటోంది వింతగా.

అవునత్తయ్యా! మనింట్లో ప్రొద్దున్న కాఫీ
మ,మధ్యాహ్నం కూర పులుసు, పప్పుతో భోజనం
త్రం టీ. వారానికో పదిరోజులకో పండో ఫలమో.
డ ఈ పూటకి ఆ పూట భోజనం తప్పితే ఏమీలేదు.
పచ్చడి మెతుకులు, చారునీళ్లు. తిండికి ముఖం వాచి
పచ్చాననుకో. నా అదృష్టం బాగుండి ఆ నరకం నుండి
విడుదలయ్యాను'' ఏదో అనాలనుకున్న శారద అత్తగారు
అయోమయంలోపడింది.

** ** **

''మీకున్న శుచీ శుభ్రం చూసి నేర్చుకోవాలత్తయ్యా!
మా ఇంట్లో అంతా ఏడ్చి ఒక్కటీ సక్రమంగా చెయ్యరు.
అసలు ఇంటికి అదృష్టం ఇల్లాలే. ఈ ఇల్లు సలక్షణంగా
వుందంటే అది మీ చలవే అత్తయ్యా'' వ
డియాలుపెడుతూ ఒకసారి

''మంచి మనసుకు ఎప్పుడూ మంచే జరుగుతుంది.
చూడండి మామయ్యగారికి ప్రమోషన్‌వచ్చింది.
నిజానికి ఆయన విజయం వెనుక మీ పూజలు, వ్రతాలు,
నోముల పుణ్యఫలం వుందత్తయ్యా! ఇలా ఇంకోసారి శారద
మాటలకు అత్తగారి తబ్బిబ్బయి, నోటిమాటరాక కలవ
రపడిపోయేది.


''ఏమండీ దయచేసి నా పుట్టింటి సంగతి నా దగ్గర
ఎత్తకండీ. నా జన్మలో వాళ్ల ముఖం చూడనని వ
ట్టేసుకున్నాను. ఒక బోడి మోటారు సైకిల్ ఇవ్వలేని
ఆయన్ను 'నాన్న' అని పిలవడం ఛీ ఆయన కూతుర్నయి
నందుకు సిగ్గుపడుతున్నాను...''

ఇలా ఒకసారి

''మీరువెడతానంటే వెళ్లండి! నేనుమాత్రం రాను.
వెల్లాయి పెద్దమనిషయింది. పేరంటం పెడితే రా అని
పిలిస్తే వెళ్లడమేనా? ఇంటి అల్లుడికి మోటారు సైకిల్ ఇవ్వ
డానికి చేతులు రావు. ఇటువంటి అనవసరపు ఖర్చులు
చేయడానికి డబ్బెలా వస్తుందో!''

ఇంకోసారి

శారద భర్తకు మోటారు సైకిల్‌మీద ఆశ పోలేదు. ఆ
విషయం శారదకు తెలుసు. మోటారు సైకిలు ధరలు
పెరిగాయి. కనీసం మూడువేలులేనిదే రాదు. పేరంటానికి



### రహస్యం

''ఏమయ్యా సర్వరూ? ఇదే
కూర నిన్న ఎంత బావుందీ! ఇవాళ
ఇలా తగలడిందేం?'' కస్టమర్
అరిచాడు.

''నిన్నటికూర మరి ఇవాళకి
ఎలా వుంటుంది? ఇలాగే ఉంటుం
ది. దానికి నామీద ఎగిర్తే ఏం
లాభం?'' తేలిగ్గా చెప్పాడు సర్వర్.

—ఎ.ఎల్.సవర్చల (బాపట్ల)


మరి ఇప్పుడు !
ప్రపంచ ప్రప్రథమ వనమూలికల
హెయిర్ డై నిజంగా మీ
కేశపోషణకు సహకారి...



... నైసర్గిక వనమూలికలతో తయారుచేయబడినది.



హెయిర్ డై బ్లాక్ మరియు
బ్రౌన్ ఛాయలలో లభిస్తుంది.
Banjara's
HERBAL
బంజారాస్ హెర్బల్ ప్రాడక్ట్స్ (ప్రై) లి.
బొంబాయి ఎస్టేట్ 207, సిక్ రోడ్,
సికందరాబాద్–500 003

ఉచితం
ప్యాక్‌లో షాంపూ సీసా

వనమూలికలతో తయారైన ఇతర ఉత్పాదనలు:
రోజ్ స్కిన్ టానిక్, ఆమ్లా హెయిర్ ఆయిల్
శికాకాయ్ షాంపూ, అల్మండ్ లనోలిన్
(కండిషనింగ్ వారకానికి) హైడర్
అంక్ హీలర్.
లిమన్ ఆలో (క్లెన్సింగ్ క్రీమ్)
ఆల్‌పర్పస్ క్రీమ్.
పింపుల్ ట్రీట్‌మెంట్ క్రీమ్.
టచ్ & గ్లో (ఫేస్ మాస్క్)

DRISHTI ADV/BHP/86-7